# లోకల్ కావాలా.. బ్రోకర్ కావాలో.. ఆలోచించండి



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడ్కోల్‌లో భారీగా తరలివచ్చిన గ్రామస్తులు

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..
- ఎన్నిల ప్రచారంలో పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ రూరల్, నవంబర్ 24 : బాన్సువాడ నియోజకవర్గాన్ని తొమ్మిది సంవత్సరాల కాలంలో దాదాపు రూ.10వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని, రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ మండలంలోని సోమ్లానాయక్ తండా, కోనాపూర్, పులిగుండుతండా, హన్మాజీపేట్, సంగోజీపేట్, తాడ్కోల్, బుడ్మి, కొత్తాబాది, తిర్మలాపూర్, మొగులాన్‌పల్లి, మొగులాన్‌పల్లితండా, దుంకుడు మోరితండా గ్రామా ల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామాలకు వచ్చిన పోచారానికి మహిళలు బోనాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిజాంసాగర్ ప్రాజెక్టు కింది ఆయకట్టుతో పాటు సిద్దాపూర్ రిజర్వాయర్, ఎత్తిపోతల పథకాల ద్వారా నియోజకవర్గంలో 1.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు నడుంబిగించి సఫలీకృతం అయ్యానని చెప్పా రు. గట్టుమీది గ్రామాలైన హన్మాజీపేట్, కోనాపూర్, సంగోజీపేట్, కాద్లాపూర్, సోమ్లానాయక్ తండా, పులిగుండు తండా తదితర గ్రామాల బీడు భూములకు రెండు పంటలకు పుష్కలంగా సాగు నీరు అందించేందుకు రూ.200 కోట్లతో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. రిజర్వాయర్ పనులను వేగవంతంగా కొనసాగుతున్నాయని, వచ్చే జూన్ నాటికి సాగు నీరు అందించడమే తన లక్ష్యమని రైతులకు బరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే పోచారం గెలుపు తప్పని సరి అని, రైతులు, గట్టుమీది గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ముందు వచ్చి సిద్దాపూర్ రిజర్వాయర్ కావాలి.. పోచారం గెలవాలని నినాదాలు చేస్తూ ఊరురా బైక్ ర్యాలీ చేపట్టాలని రైతులకు, బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

**నేను పక్కా లోకల్.. వలస నాయకులను తరిమి కొట్టండి..**

బాన్సువాడ నియోజకవర్గ ప్రజలే నా బలగం.. బలం అని, తాను మరణించినా కట్టే కాలేది ఇక్కడేనని పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. పక్క నియోజకవర్గాల్లో చెల్లని నాయకులు ఇక్కడకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఓటు హక్కుతో వారిని తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఏనుగు రవీందర్ భూ కబ్జాకోరని అన్నారు. కోనాపూర్, హన్మాజీపేట్, సంగోజీపేట్ గ్రామాల్లో 627,32 సర్వే నంబర్‌లోని భూములకు పోడు పట్టాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోర్లంక్యాంపు, కోనాపూర్, బుడ్మి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్పీకర్ పోచారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంగోజీపేట్ గ్రామంలో పలు కుల సంఘాలు పోచారానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు ఇచ్చారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు సంగమేశ్వర్ ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.11వేలు పోచారానికి అందజేశారు. బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగు రవీందర్‌రెడ్డి ఒక భూ భకాసురుడని, పేద ప్రజలను పీడించే నాయకుడని, అలాంటి వ్యక్తికి ఓటు వేస్తే ప్రజలకు తిప్పలు తప్పవని ఏనుగు రవీందర్‌రెడ్డి సొంత గ్రామమైన ఎర్రాపహాడ్‌కు చెందిన రైతులు చిట్యాల సాయిలు, బాలయ్య, దుర్గవ్వ అన్నారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్, ఎంపీపీ, జడ్పీటీసీలు దొడ్ల నీరజారెడ్డి, పద్మారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, సర్పంచులు వెంకటరమణారావు, రాజమణి, లక్ష్మి, అంకిత, ఎంపీటీసీ సభ్యులు హన్మాండ్లు, సుధాకర్‌రెడ్డి, ఇంద్ర, రుక్మిణి, డీసీసీబీ డైరెక్టర్లు సంగ్రాం నాయక్, భూషన్‌రెడ్డి, బుడ్మి, బాన్సువాడ సొసైటీ చైర్మన్లు గంగారాం, కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, గురువినయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, బాల్ సింగ్, ప్రశాంత్‌కుమార్, సామేందర్, శంకర్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, సాయిలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచారం



సంగోజీపేట్‌లో బోనాలతో స్పీకర్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు, నాయకులు


## పోచారానికి ఊరూరా జన నీరాజనం

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బాన్సువాడ పట్టణం, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్‌తోపాటు తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి పలు గ్రామాల్లో ప్రచారానికి రావడంతో ప్రజలు ఘనస్వాగతం పలికారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన పోచారం శ్రీనివాసరెడ్డికే ఓట్లు వేస్తామని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఊరూరా జననీరాజనం పలుకుతున్నారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 24



చిక్కడ్‌పల్లిలో ఇంటింట బీఆర్ఎస్ ప్రచారంలో పోచారం సురేందర్‌రెడ్డి



మోస్రా లో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తున్న పోచారం కూతురు అరుణారెడ్డి



కోటగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## నిండు మనస్సుతో ఆశీర్వదించండి



స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిని సన్మానించిన ముస్లింలు

బాన్సువాడ, నవంబర్ 24 : బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాన్సువాడలోని పెద్ద మజీద్‌కు శుక్రవారం చేరుకొని కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మైనార్టీలను అభ్యర్థించారు. బాన్సువాడ కా షేర్ హై.. పక్కా లోకల్.. సీనన్న అంటూ కార్యకర్తలు, అభిమానులు నినాదాలు చేశారు. అనంతరం పెద్ద మజీద్‌లో పోచారం, డీసీసీబీ చైర్మన్ మజీద్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీలకు స్పీకర్ పోచారం, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నార్ల నందకుమార్ గుప్తా, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, నర్సింహాచారి, వనం గంగాధర్, అందెరాజు, మైనార్టీ నాయకులు మహ్మద్ ఎజాస్, మైనార్టీ ఫంక్షన్ హాల్ అధ్యక్షుడు వాహబ్, మీరా సేట్, హకీం, లాయక్, అలీమొద్దీన్ బాబా, రహీం, ఫయాజ్, సయ్యద్ ఇలియాస్, తయ్యబ్ అర్బాస్, గౌస్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్, నవంబర్ 24 : బాన్సువాడలోని 18వ వార్డుకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. వీరికి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకలు మహ్మద్ ఎజాస్, బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకూ ఖాళీ అవుతున్న కాంగ్రెస్

రుద్రూర్, నవంబర్ 24 : ఎన్నికల వేల రుద్రూర్ మండలం కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకూ ఖాళీ అవుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది యువకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బాన్సువాడ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువకులు పార్టీలో చేరారు. వీరికి పోచారం సురేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలో స్థానిక నాయకులకు చేతకాకపోవడంతోనే స్థానికేతర నాయకులకు టికెట్‌లు ఇచ్చాని ఎద్దేవా చేశారు. పోచారం శ్రీనివాసరెడ్డి వెంట ఉండి అభివృద్ధిలో తమవంతు కృషి చేస్తూ సహకరిస్తామని యువకులు అన్నారు. పార్టీలో చేరిన యువకులు సురేందర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, వైస్ ఎంపీపీ సాయిలు, పార్టీ గ్రామాధ్యక్షుడు గంగారాం, హన్మంతు, అహ్మద్ హుస్సేన్, సంగయ్య, ఇర్ఫాన్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి